


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 5 జూన్ 2024 పేజీలు 8


# మెదక్‌లో... వికసించిన కమలం



- గజ్వేల్ లో, సిద్దిపేటలో చతికిల పడ్డ బారాస
- మొత్తం ఓటర్లు 18,28,210
- పోలైన ఓట్లు 13,72,894
- బీజేపీ అభ్యర్థికి 4,71,217
- కాంగ్రెస్ అభ్యర్థి కి 4,32,078
- బి ఆర్ ఎస్ అభ్యర్థి కి 3,96790
- కాంగ్రెస్ అభ్యర్థి పై బి జేపీ అభ్యర్థి 39,139 ఓట్ల మెజార్టీతో గెలుపు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మెదక్ లోక్ సభ ఎన్నికల ఫలితాలలో బిజేపి అభ్యర్థి మాదవనేని రఘునందన్ రావు సమీప కాంగ్రెస్ అభ్యర్థి నీలం మదు పై 39,139 ఓట్లతో విజయం సాధించారు.మెదక్ పార్లమెంటు లో 18,28,210 ఓటర్లు ఉండగా 13,72,894 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.బిజేపి అభ్యర్థి మాదవనేని రఘునందన్ రావు కు 4,71,217 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మదు కు 4,32,078 ఓట్లు , బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి కి 3,96,790 ఓట్లను సాధించారు.సమీప కాంగ్రెస్ అభ్యర్థి నీలం మదు పై 39,139 ఓట్ల మెజార్టీ తో బిజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు మెదక్ ఎంపీగా విజయం సాధించారు. మాజీ ముఖ్యమంత్రి , బారాస అధ్యక్షుడు ప్రాతినిధ్యం వహించే గజ్వేల్ లోనూ, మాజీ మంత్రి హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట లోనూ బారాస వెనుకంజలో ఉండడం సర్వత్రా చర్చనీయాంశం గా మారింది.

## సంబరాలలో మునిగిన బిజేపి శ్రేణులు

మెదక్ పార్లమెంటు స్థానాన్ని బిజేపి కైవసం చేసుకోవడం తో మాధవనేని రఘునందన్ రావు విజయాన్ని హర్షిస్తూ సర్వత్రా బిజేపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఆయా పట్టణాలలో, గ్రామాలలోని చౌరస్తాలలో టపాకాయలు కాలుస్తూ ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకుంటూ బిజేపి జిందాబాద్, మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కేరింతలు చేస్తూ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

## జహీరాబాద్‌లో... కాంగ్రెస్ విజయం

- మెదక్‌లో రెండో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మూడో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి
- జహీరాబాద్ లో రెండవ స్థానంలో బీజేపీ అభ్యర్థి బేబీ పాటీల్

మూడవ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్



సంగారెడ్డి మేజర్ న్యూస్ మెదక్ పార్లమెంట్ పరిధిలో 7 నియోజకవర్గాలు ఉండగా ఆరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వారు ఉన్నారు. మెదక్ స్థానంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు తీవ్ర నిరాశన ఎదురైయింది. మెదక్ పార్లమెంటులో అందరి అంచనాలను మించి బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు 39 వేల పైచిలుకు ఓట్ల విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ, మాజీ కలెక్టర్ వెంకటరామిరెడ్డిని బరిలోదించారు. ట్రబుల్ షూటర్ గా హరీష్ రావు చరిష్మా గతంలో రెండుసార్లు మెదక్ పార్లమెంట్ పై బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ అనుకున్నారు వెంకటరామిరెడ్డి గెలుస్తారని ఎమ్మెల్యేలు సైతం దీమా వ్యక్తం చేశారు. కానీ దేశం మొత్తం నరేంద్ర మోడీ తన వాక్చాతుర్యంతో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు రౌండ్ రౌండ్ కు మెజార్టీ 'పెరుగుతూ విజయం సాధించారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీల్లో నిలిచి 46 వేల ఓట్లు తెచ్చుకున్న బీసీ సమాజాన్ని వర్గానికి చెందిన నీలం మధు ముదిరాజ్, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి మెదక్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. కొంత పోటీ ఇచ్చిన రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. నీలం మధు గెలుపు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మంగా తీసుకొని మెదక్ పార్లమెంటుపై కచ్చితంగా విజయం సాధించాలని నాలుగు సార్లు ఈ జిల్లాలో వివిధ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అందుకోలేకపోయింది. జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, మైనంపల్లి హనుమంతరావు, జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు అహర్నిశలు సర్వశక్తులు వడ్డీన మెదక్ పార్లమెంటు ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపారు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుకు 39వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు.

వివరాలు 8లో

## బిఆర్ఎస్... కంచుకోటకు బీటలు

- మెదక్ గడ్డపై కాషాయం జెండా
- కాంగ్రెస్ అభ్యర్థి పై భారీ మెజారితో గెలిచిన రఘునందన్ రావు.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పై భారీ మెజార్టీతో గెలుపొందారు టిఆర్ఎస్ కంచుకోటగా ఉన్న మెదక్ పార్లమెంట్ మూడో స్థానానికి పరిమితమైంది. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు 6 మంది ఉన్నా కూడా బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మూడో స్థానానికి పరిమితం అయ్యారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ రెండుసార్లు ప్రాతినిధ్యం వహించిన గజ్వేల్ నియోజకవర్గం లోను బిఆర్ఎస్ కు గట్టి దెబ్బ తగిలింది మాజీ మంత్రి హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజవర్గం లోను బిఆర్ఎస్ కు మెజారిటీ దక్కలేదు దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనంలో మెదక్ పార్లమెంట్ లో కాషాయం జెండా రెపరెపలాడింది. మెదక్ పార్లమెంట్ పరిధిలో త్రిముఖ పటీలో నువ్వా నేనా అన్నట్టు రా నరాలు తెగే విధంగా ఫలితాలు వెలువడినాయి మొదటి రెండు రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముందంజలోకి వచ్చారు తర్వాత బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ముందంజలోకి వచ్చారు. తరువాత బీజేపీ అభ్యర్థి అన్యోన్యంగా కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పై 39 వేల పైచిలుకు మెజారిటీతో రఘునందన్ రావు గెలుపొందారు.

# కిషన్‌రెడ్డి గెలుపు మాదిగల గెలుపే

## మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలను ఓడించాం.. కిషన్ రెడ్డిని గెలిపించాం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దప్పు మల్లికార్జున్ మాదిగ ఎమ్మెస్పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషన్ రెడ్డి మాదిగ జాతికి ఆత్మబంధువే కాదు మూడు దశాబ్దాల దండోరా పోరులో భాగస్వామి. కిషన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు, కష్టపడ్డ నాయకులకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. కిషన్ రెడ్డి గెలుపును హర్షిస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం దగ్గర బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజెవైఎం బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు లడ్డు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కట్ట శంకర్ మాదిగ, గజ్జల రాజశేఖర్ మాదిగ, తుమ్మల శివప్రసాద్ మాదిగ, మహేందర్ మాదిగ, దప్పు మహేష్ మాదిగ, అమ్ముగూడెం దశరథ మాదిగ, నిఖిల్ అబ్బు, దీపక్, సాయి వనమాల శ్రీనివాస్, మనోహర్, రజరపు ప్రవీణ్ మాదిగ, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ ఎంపీగా గెలుపొందిన మల్లు రవికి అభినందనలు తెలియజేసిన గంజి శ్రీనివాస్ నేత



హైదరాబాద్, మేజర్ న్యూస్: నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన మల్లు రవికి టీపీసీసీ వివర్సల్ ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గంజి శ్రీనివాస్ నేత మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మల్లు రవ ఎంత కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు పథకాలు అమలు చేయడంలో భాగంగా రేషన్ కార్డులు జారీకి సమయం లేకుండానే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో లబ్ధిదారులకు వైట్ రేషన్ కార్డులు ప్రభుత్వం జారీలు చేయలేకపోయిందన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోయినప్పటికీ వైట్ రేషన్ కార్డు జారీ చేయనప్పటికి అన్ని వర్గాల ప్రజలకు ఐదు లక్షల రాజు ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచుతూ అందరికి వర్తింపజేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుందన్న ఆవేదనతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో బస్సు రవాణా సౌకర్యం, 2 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం వర్తింపజేయడం, ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు రాజు ఆరోగ్యశ్రీ పథకం పెంచడం, ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారులకు మహిళలకు ఐదు లక్షల రూపాయలు వర్తింపజేయడం లాంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఆరో పథకాన్ని ఎన్నికల కోడ్ ఉన్నందున పరిగణలోకి తీసుకోలేరని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి ప్రజల సంక్షేమాన్ని కృషి చేసిందన్నారు. అయితే పేదలను పట్టించుకోని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరు గ్యారెంటీలను అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని, వారు మాట్లాడిన మాటలకు బహుమతిగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.

## ఈటల భారీ విజయంతో ఆల్వాల్ బీజేపీ శ్రేణుల్లో అంబరాన్నంటిన సంబరాలు






ఆల్వాల్, మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి నియోజక వర్గ పార్లమెంట్ అభ్యర్థి గా ఈటల రాజేందర్ భారీ మెజారిటీ తో ఘనవిజయం సాధించడం తో ఆల్వాల్ లో బీజేపీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని తాకాయనందం అతిషయోక్తి కాదు..తెలంగాణ రాష్ట్రం లో అతిపెద్ద నియోజక వర్గమైన మల్కాజ్గిరి నియోజక వర్గం లో ఉన్న సిగ్మెంట్ల లోని అన్నివర్గాల ప్రజలు పోయిన సారి కాంగ్రెస్ ఎమ్. పి. గా.ప్రస్తుతం ముఖ్య మంత్రి గా ఉన్న ఏనుముల రేవంతన్న రెడ్డి కి అవకాశం ఇవ్వగా, ఈసారి బిజెపిని హక్కున చేర్చుకున్నారు. భారీ మెజారిటీ తో ఈ టలను గెలిపించడం తో ఆల్వాల్ లోని 133 మచ్చబోల్లారం గోపాలనగర్ లో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. సంబరాల్లో భాగంగా బానాసంచాలు పేల్చారు అందరికి మిఠయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ యాదవ్, ప్రదీప్ కుమార్, సుజాత మోయ్యి, శ్రీకాంతా చారీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రైమాసిక ఫలితాలలో అత్యధిక లాభాలను ఆర్జించిన సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్

SALASAR
Building a stronger future

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ వన్ స్టాప్ ఇంజనీరింగ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ ప్రొవైడర్. కంపెనీ రైల్వే మరియు పవర్ రంగాలకు టర్న్‌కీ ఈ .పి.సి సేవలను అందించడంలో నిమగ్నమై ఉంది మరియు టెలికాం టవర్లు, మోనోపోల్స్ మరియు ఇతర భారీ ఉక్కు నిర్మాణాల రూపకల్పన మరియు తయారీలో కూడా నిమగ్నమై ఉంది. ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, సలాసర్‌సైడ్ యొక్క నిర్వహణ బృందం, "క్యూ4 లో 35% కి పైగా వృద్ధి నీ నమోదు చేసినట్లు తెలిపారు. ఫై.వై 24 కోసం తమ వ్యాపారం మరియు ఆర్థిక పనితీరును పంచుకోవడానికి సంతోషిస్తున్నామనీ తెలిపారు.తమ ప్రస్తుత ఆర్డర్ బుక్ ది రూ. 24,600 ఎం.ఎన్ క్లయింట్ విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది మరియు భవిష్యత్ వృద్ధికి బలమైన పునాదిని ఏర్పరుస్తుంది. రైల్వే, పవర్ మరియు టెలికాం రంగాలలో ఉన్న అధిక డిమాండ్ మా పరిష్కారాల ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది మరియు మా వ్యూహాత్మక దృష్టికి అనుగుణంగా స్థిరమైన వృద్ధిని అనుమతిస్తుంది.ఈ సముపార్జనతో సలాసర్ ప్రత్యేక ప్రయోజనాలను పొందుతుంది, సలాసర్ యొక్క మార్కెట్ ఉనికిని పెంపొందించడం, దాని సేవా పోర్ట్‌ఫోలియోను విస్తరించడం మరియు మెరుగైన సామర్థ్యం మరియు లాభదాయకత కోసం కార్యాచరణ సినర్జీలను నడపడం. ఈ.ఎం.సి, భారతదేశం మరియు విదేశీ మార్కెట్‌లో విజయవంతమైన భారీ స్థాయి ప్రాజెక్ట్ డెలివరీలకు ప్రసిద్ధి చెందింది, పవర్ ట్రాన్స్‌మిషన్ మరియు సబ్‌స్టేషన్ విభాగాలలో సలాసర్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది

## కవుల 'ఊహల వేదిక'ను అక్షరీకరించిన 'ఏనుగు'




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : కవి ఏనుగు నరసింహారెడ్డి యాదాద్రిభువనగిరి జిల్లా కల్లోనికుంట గ్రామానికి చెందినవారు 6.4.1968న జన్మించారు.తల్లిదండ్రులు ఏనుగు లక్ష్మమ్మ,కృష్ణారెడ్డి.సమాంతర స్వప్నం, నేనే, మట్టిపాట, కొత్తపలక,హైద్రాబాద్ విషాదం, మూలమలుపు, అంతరంగం, తెలుగు రాష్ట్రాల రెవెన్యూ వ్యవస్థ, నిన్ననేడురేపు, సమాహార,గుర్రం జాషువా కవిత్వం డిలాన్ థామస్ కవిత్వంలో, బాల్యం, తెలుగుహిందీ జాతీయోద్యమగీతాలు, తెలంగాణ రుబాయిలు,అసఫ్‌జాహీ సంస్థానం విలీనగాథ, నీడల దృశ్యం, పూలపూలవాన, ఊహలవేదిక–పుస్తకాలను 'ఏనుగు'వెలువరించారు.మూలమలుపు కవిత్వం, కొత్తపలక కవిత్వం పుస్తకాలు ఇంగ్లీషులోకి అనువాదం అయ్యాయి.ఊహల వేదిక –ఆధునిక కవిత్వవిమర్శ పుస్తకంలో 62 వ్యాసాలు ఉన్నాయి.కొండపల్లి నిహారిణి, దాసోజు లలిత, పెరుమాళ్ళఆనంద్,గజవెల్లి,శాంతికృష్ణ,జాషువా,సినారె తదితర కవుల కవిత్వంపై వ్యాసాలు ఉన్నాయి.తెలంగాణ విశిష్ట సాంస్కృతిక శోభ, ఇష్టకవన సమూహాలు..తదితర వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయి.డా.సినారె సాహితీపురస్కారాన్ని అందుకున్న డా.ఏనుగు కు అభినందనగా సృజనసాహితీ 'ఏనుగు' రచించిన 'ఊహల వేదిక'పుస్తకాన్ని తీసుకురావడం విశేషం!కవుల 'ఊహల వేదిక'ను అక్షరీకరించిన 'ఏనుగు' అభినందనీయుడు!

## ఈటల గెలుపు పట్ల బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి భారీ ర్యాలీ - సంబురాలు

### కార్యకర్తలు, కాలనీల వాసులకు మిఠాయిలు తినిపించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమల్కాజ్‌గిరి బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ ఘన విజయం సాధించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బిఎన్‌రెడ్డినగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ పటాసులు కాలుస్తు సాగర్ రహదారి బిఎన్‌రెడ్డినగర్ చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి స్వయంగా కార్యకర్తలు, కాలనీల వాసులకు మిఠాయిలు తినిపించి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీని గెలిపించుకోవడం కోసం ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తతో పాటు కాలనీ వాసులు కూడా ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. మల్కాజ్‌గిరి ఎంపిగా ఉద్యమ నేత ఈటెల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు కష్టపడిన కార్యకర్తలు, ఓట్లు వేసిన కాలనీ వాసులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ బిజెపి అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, దాసాంజనేయ స్వామి ఆలయ కమిటి చైర్మన్ రాజిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, చిత్రాంజన్, శ్రీశైలం, మల్లారెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షులు రవిశంకర్, పార్టీ నాయకులు నారాయణరావు, బొమ్మ రఘురామ్‌నేత, నరసింహారెడ్డి, శ్రీదర్‌రావ, ప్రేమ్‌నాద్, కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శం

## మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయకుమార్ గుప్తా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఒరవాడిని సృష్టించి పిఠాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించిన కొణిదల పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శమని కూకట్ పల్లి చెందిన జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్తా అన్నారు.గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం , బిజెపి పార్టీలతో కలిసి తో జనసేన పార్టీ కూటమిలో భాగంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొంది కూటమి విజయకేతంలో భాగమయ్యారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించిన పవన్ కళ్యాణ్ 70 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీ సాధించి విజయం పొందారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమన్న వైసీపీ నేతల అహంకారపు ధోరణికి తన విజయంతో సమాధానం చెప్పారు .అహంకారం ఎప్పటికీ పనిచేయదని గత అధికార ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారు. ఎవరిని తక్కువ అంచనా వేయొద్దని తన గెలుపుతో నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను తనదైన శైలిలో అభివృద్ధి చేసి చూపించడం పవన్ కళ్యాణ్ ప్రత్యేకత అన్నారు . తనకు విజయం అందించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో పాటుగా తన మిత్రపక్షులైన కూటమి తెలుగుదేశం, బిజెపి నేతలకు ప్రత్యేక జై కుమార్ గుప్తా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు స్నేహితుల్లో కలిసి తాపాసులు కాల్చి సీట్లు పంచి పెడుతూ సంబరాలు నిర్వహించారు.

## కిషన్ రెడ్డి గెలుపుతో స్వీట్లు పంచిన బిజెపి నేత కేశబోయిన శ్రీధర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు మరొకసారి అభివృద్ధికి పట్టం కట్టారని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన అన్నారు. కిషన్ రెడ్డి ఎంపీగా గెలవడంతో హిమాయత్ నగర్ డివిజన్ లో స్వీట్లను పంచారు. ఈ సందర్భంగా కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ.. గత 5 సంవత్సరాలలో కిషన్ రెడ్డి సికింద్రాబాద్ అభివృద్ధి కోసం ఏంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మరొకసారి విజయం సాధించిన కిషన్ రెడ్డికి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజిత్, శ్రీశైలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 'తిరుమల శ్రీవెంకటేశ్వరుని దిశానిర్దేశం' పుస్తకావిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః శ్రీవెంకటేశ్వర మహామంత్రపీఠం ఆధ్వర్యంలో 'తిరుమల శ్రీవెంకటేశ్వరుని దిశానిర్దేశం' స్వామివారి దివ్య లీలలు, మొదటి సంపుటము పుస్తకావిష్కరణసభ రవీంద్రభారతిలో జరిగింది రమాప్రభ బృందం చే భజగోవిందం కార్యక్రమం నిర్వహించింది.డా.కేవీరమణాచారి, పి.లలితవాణి, ప్రభాకర్, టి.గౌరీశంకర్, గోవిందరావులు అతిథులుగా హాజరయ్యారు.శ్రీదేవనాథ్ జీయరు స్వామి వారి ప్రత్యక్షపర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

## శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక ప్రతిభా పురస్కారాల ప్రకటన



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్న్యూస్ ః కామన్డయాస్ సంస్థ శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక ప్రతిభా పురస్కారాల విజేతలను ప్రకటించింది. ఈమేరకు సంస్థ ప్రధానకార్యదర్శి తంగెళ్ళపల్లి రమాదేవి వివరించారు. పురస్కార గ్రహీతలు వీరే– కావ్యసుధ(ఆధ్యాత్మిక సాహిత్యం), డా.ఈటెల సమ్మన్న(కవిత్వం), అయోధ్య (గ్రంథాలయ ఉద్యోగ సంఘాల నేత), ఎం.సుబ్బలక్ష్మి (లైబ్రేరియన్, సీసీఎల్), కవిత(ఔట్సోర్సింగ్,సీసీఎల్), బండారు రామచంద్రరావు(ఆధ్మాత్మిక కవిత్వం), రాగరంజని(నృత్యగురువు), రుద్రశంకర్(తెలంగాణఉద్యమం), హరీత్రుడా(తెలంగాణఉద్యమం),మంజుల సూరోజు(తెలంగాణసినిమా), విశ్వకర్మ డీఆర్కే(కళలు , అంతర్జాతీయం), రావూరి కోటేశ్వరరావు(జర్నలిజం, ఫోటోగ్రఫీ).ఈ విజేతలను ఈనెల 30న రవీంద్రభారతిలో సత్కరించనున్నట్లు రమాదేవి తెలిపారు. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి(తెలంగాణ ప్రభుత్వమాజీ సలహాదారు ఐఏఎస్ రిటైర్డ్ )పాల్గొంటారని ఆమె తెలిపారు.

## కిషన్ రెడ్డి రెండోసారి ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రవిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్రమంత్రి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నుండి రెండోసారి ఎన్నికైన సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించిన పి. రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.

## 'మల్లియలారా మాలికలారా' కళాసమ్మేళనం..



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్న్యూస్ ః శ్రీరాగరమ్య కల్చరల్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ 'మల్లియలారా మాలికలారా 'సంగీతం,నృత్య , సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మల్రెడ్డి రామ్రెడ్డి (చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్ మెంట్ అథారిటీ), విశిష్ట అతిథిగా కొత్తపల్లి జైపాల్రెడ్డి( డైరెక్టర్ రైతు సేవ సహకార సొసైటీ బ్యాంక్),అశోక్ గుజ్రాల, శిరీషదేవి,హేమ వనసర్ల,సౌజన్య, భరణి, అపర్ణ, సౌమ్య, రాణి ప్రియ,ధనలక్ష్మి, సాయిసింధు, మాధవిశర్మ, జానకి, డా.సౌజన్య రాజన్లు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రమ్య (వ్యవస్థాపక అధ్యక్షురాలు )ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.ఈ కార్యక్రమం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగింది.

## ఏపీలో టీడీపీ గెలుపుతో వడ్డేపల్లి ఎంక్లేవ్‌లో సంబరాలు

### పాల్గొన్న పీ.ఎస్.ఆర్.కే. భగవాన్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ కూటమి అఖండ విజయం సాధించడంతో కూకట్ పల్లి వడ్డేపల్లిలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భగవాన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత పి ఎస్ ఆర్ కే భగవాన్ పాల్గొని మిఠాయి లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన కూటమి అభ్యర్థులు విజయం సాధించడం అభినందించగా పరిణామన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అడ్డాల వెంకటరత్నం, ఫణి, ఎం.వి.ఆర్ వెంకట్ రావు, దుర్గాప్రసాద్, రాజశేఖర్, హరి, రామచంద్ర రావు, వెంకటరమణ, శర్మ, డాక్టర్ సంతోష్, సుఖేష్, నిరూప్, చక్రవర్తి, సుజిత్, పృద్వి, శ్యామ్, అగ్ని, వట్టి శ్రీనివాస్, సీతారామరాజు, బాలాజీ, బాబి, నరేంద్ర, రవీంద్ర, రంగరావు, అనుదీప్, రాంబాబు, కౌశిక్, మారుతి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి గెలుపు ఆనందదాయకం : లక్ష్మణ్ రెడ్డి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్బీ సికింద్రాబాద్ ఎంపీ గా అజాత శత్రువు జి.కిషన్ రెడ్డి రెండోసారి వరుసగా గెలవడం ఆనందదాయకంగా ఉందని యూసఫ్ గూడ బిజెపి నాయకులు లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం లోను, సికింద్రాబాద్ లోను బిజెపి గెలవడం తో ఈ సందర్భంగా పలువురికి మిఠాయిలు పంపిణి చేశారు. కిషన్ రెడ్డి గెలుపు కి కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలుపారు.

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తగిన గుణపాఠమే : లోక్‌దళ్



అంబర్పేట, మేజర్న్యూస్ః ప్రజా వ్యతిరేక పార్టీలకు తగిన గుణపాఠం చెప్పిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భారత జాతీయ లోక్దళ్(ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరక ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పుల్లూరి వెంకట రాజేశ్వర్ రావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి కూడా అనుకున్న సీట్లు రాలేదని తెలిపారు. అలాగే ఏపీలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న ఏక పక్ష నిర్ణయాలతో ప్రజలు విసిగిపోయారని, విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు గెలుపు పట్ల హర్షం తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ప్రజలకు ఉపయోగపడితే బాగుటుందని, సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేసి, నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు కృషి చేయాలని పుల్లూరి వెంకటరాజేశ్వర్ రావు తెలిపారు.

## బీజేపీ సంబరాలు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : సికింద్రాబాద్ లోక్సభ సీటును బీజేపీ జి.కిషన్రెడ్డి గెలుపు సాధించడంతో ముషీరాబాద్ బీజేపీ నేతలు కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ఆర్టీసీ క్రాస్రోడ్స్‌లో బీజేపీ సందడి చేసింది.

# పెద్ద శంకరంపేటలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా సురేష్ షెట్కర్ గెలుపొందడంతో మంగళవారం పెద్ద శంకరంపేటలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేటలో భాజా భజంత్రీలతో ర్యాలీ నిర్వహించి బాణాసంచాలు కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్ .. జనార్ధన్.. రాజేందర్ గౌడ్ .. దానం పల్లి నారా గౌడ్.. పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. దాచా సంగమేశ్వర్.. పెరుమల్ గౌడ్. నర్సింలు చారి.. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు హర్షనీయం



మద్దూర్/మేజర్ న్యూస్ : భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం నుండి కిరణ్ కుమార్ రెడ్డికి 2317 మెజార్టీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామాల వారిగా మద్దూరు 650,సలాక్ పూర్ 364,లద్నూర్ 312,మర్మముల 270,రేబర్తి219, గాగిల్లాపూర్ 201,నర్సాయపల్లి172, వంగపల్లి 48, వల్లంపట్ల 45,ధర్మారం 36,ఓట్లుగా మెజార్టీ వచ్చినట్లు ఆయన తెలిపారు. శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, గెలుపుకు కృషిచేసిన జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కి జిల్లా, మండల, నాయకులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పిడుగుపాటుతో యువకుడు మూడు మేకల మృతి



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా పెద్ద శంకరపేట మండల పరిధిలోని బూరుగుపల్లి చందా నాయక్ తండాకు చెందిన మూడవ జైపాల్ ( 25) మంగళవారం మేకలు కాయడానికి వెళ్లడంతో ఒక్కసారిగా పిడుగు పడటంతో యువకుడు జైపాల్ తో పాటు మూడు మేకలు మృతి చెందినట్లు స్థానికులు పేర్కొన్నారు.. చందా నాయక్ తాండకు చెందిన జైపాల్ ప్రతిరోజు మేకలను కాస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.. కాగా మృతుడు ముదావత్ జయపాల్ భార్య ప్రస్తుతం గర్భం దాల్చి ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.. జైపాల్ పిడుగుపాటుతో చనిపోవడంతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి...అదేవిధంగా మంగళవారం సైతం తన వద్ద ఉన్న మేకలను తాండ గట్టు పైకి తీసుకువెళ్లి మేపసాగాడు.. ఒక్కసారిగా పిడుగు పడడంతో జైపాల్ తో పాటు అతనికి చెందిన మూడు మేకలు మృతి చెందాయని స్థానికులు తెలిపారు.. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు స్థానికులు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు..మృతుడి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు..

# ఆర్థిక సహాయం అందజేత



దుబ్బాక,మేజర్ న్యూస్ : దుబ్బాక పట్టణానికి చెందిన సామలేటి బాలరాజు ఆర్థిక బాధలు ఎదుర్కొంటున్న క్రమంలో తన కూతురు ఆరోగ్య దృష్ట్యా హాస్పిటల్ లో స్కానింగ్ కోసం డబ్బులు లేకపోవడం తో సరస్వతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాలె రమేష్ ఎన్ ఆర్ ఐ శ్రీరామ్ ప్రతాప్ కు విషయం తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి మంగళ వారం రోజున ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు రమేష్ తెలిపారు.ఆర్థిక సహాయం అందజేసిన ఎన్ ఆర్ ఐ శ్రీరామ్ ప్రతాప్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

## మెదక్ జిల్లా 108/102 ప్రోగ్రాం ఆఫీసర్ జనార్ధన్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మెదక్ జిల్లాలో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న 108/102 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా 108/102 ప్రోగ్రాం ఆఫీసర్ జనార్ధన్ అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.. ఎక్కడ ప్రమాదం జరిగిన వెంటనే 108 సిబ్బంది స్పందించాలని వారికి సూచించారు.. గర్భిణి లు బాలింతల కోసం 102 వాహనాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.. పెద్ద శంకర్పేటలో 108 సిబ్బంది అందిస్తున్న సేవల గురించి ఆయన అభినందించారు... ఈ కార్యక్రమంలో ఈఎంఈ అధికారి మహేష్.. పైలట్ రమేష్ ఏఎంటి సంగమేష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు విజయ ఢంకా మోగించారు



కొల్చారం సూర్య మేజర్ న్యూస్ దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థిగా రఘునందన్ రావు విజయ డంక మోగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం సృష్టించారని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాతూరి దయాకర్ గౌడ్ అన్నారు, టిఆర్ఎస్ కార్యకర్తలు టపాసులు కాల్చితు జై నరేంద్ర మోడీ అంటూ నినాదించారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు,

## సంబరాలు జోరుగా

# జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు



చేర్యాల,మేజర్ న్యూస్ : భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించడంతో జిల్లా పరిధిలోని చేర్యాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా, హుషారుతో బాణాసంచాలు కాల్చి , ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు చామల కిరణ్ కుమార్ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,సంబరాలలో మునిగి తేలారు.

# ప్రజాతీర్పును గౌరవిస్తున్న...

## నాకు ఓటేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..!

### మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ లోక్ సభ ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి అన్నారు.. మంగళవారం వెలువడిన ఫలితాల్లో తన ఓటమిని మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఎంపీ గా విజయం సాధించిన రఘునందన్ రావు కు శుభాకాంక్షలు తెలియజేశారు..రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓటమికి కృంగిపోకుండా ప్రజల్లో ఉండి వారిసమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.. రాజకీయాలకు తాను కొత్త అయినా ఎంతో ప్రేమతో . తనకు పెద్ద ఎత్తున ఓటు వేసిన మెదక్ పార్లమెంటు నియోజకవర్గ ఓటరు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఎంపీ అభ్యర్థి గా అవకాశం కల్పించిన మాజీ సీఎం కేసీఆర్ కి, అలాగే నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీశ్ రావు , ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, నియోజకవర్గ , ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు సీనియర్ నాయకులు, ప్రతి కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంటు ఎన్నికలు కావడంతో జాతీయ పార్టీల ప్రభావంతో అనూహ్య ఫలితాలు రావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి గెలుపోటములు కొత్తవి కావని, టిఆర్ఎస్ 23 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో గెలుపోటములు చూడటం జరిగిందన్నారు..కేవలం 10 ఏళ్లలో



తెలంగాణ ను దేశంలోనే అభివృద్ధి, సంక్షేమం లో ముందు నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.. భవిష్యత్ లో కొలుకుంటామని అన్నారు.

ప్రజాతీర్పును గౌరవిస్తున్న...

నాకు ఓటేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..!

### జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ లోక్ సభ ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ అన్నారు.. మంగళవారం వెలువడిన ఫలితాల్లో తన ఓటమిని మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఎంపీ గా విజయం సాధించిన సురేష్ షట్కార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు..రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓటమికి కృంగిపోకుండా ప్రజల్లో ఉండి వారిసమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.. జహీరాబాద్ పార్లమెంట్ ఓటర్లు ఎంతో ప్రేమతో . తనకు పెద్ద ఎత్తున ఓటు వేసిన జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఎంపీ అభ్యర్థి గా అవకాశం కల్పించిన మాజీ సీఎం కేసీఆర్ కి, అలాగే నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీశ్ రావు , ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, నియోజకవర్గ , ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు సీనియర్ నాయకులు, ప్రతి కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. పార్లమెంటు ఎన్నికలు కావడంతో జాతీయ పార్టీల ప్రభావంతో అనూహ్య ఫలితాలు రావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి గెలుపోటములు కొత్తవి కావని, బిఆర్ఎస్ 23 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో గెలుపోటములు చూడటం జరిగిందన్నారు..కేవలం



10 ఏళ్లలో తెలంగాణ ను దేశంలోనే అభివృద్ధి, సంక్షేమం లో ముందు నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.

## జహీరాబాద్ ఎంపీగా గెలిచిన సురేష్ షెట్కార్‌ను కలిసిన జర్నలిస్ట్ యు.చంద్రశేఖర్

### ఎంపీ గెలుపు పై అభినందన

జిన్నారం మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలో విజయం సాధించిన సురేష్ షెట్కార్ ను సూర్య నేటి దినపత్రిక జర్నలిస్ట్ యు.చంద్రశేఖర్ రుద్రారం లోని గీతమ్ యూనివర్సిటీ కౌంటింగ్ కేంద్రం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ చంద్రశేఖర్, అశోక్ ను ఆత్మీయంగా పలకరించారు.జర్నలిస్టుల సంక్షేమానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని ఎంపీ అభ్యర్థిగా గెలిచిన సురేష్



షెట్కార్ స్పష్టం చేశారు.

# చాల్కిలో టవర్ ఉన్న సిగ్నల్స్ ఉన్న

## ఇబ్బందులు పడుతున్న జియో నెట్వర్క్ వినియోగదారులు

## పట్టించుకోని అధికారులు



నాల్కల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చాల్కిలో గత రెండు రోజులుగా జియో నెట్వర్క్ అభబ్బ వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. అయితే జియో టవర్ ఉన్నప్పటికీ నెట్వర్క్ రాకపోవడంతో టవర్ ఉన్న సిగ్నల్ సున్న అన్న మాటకు అర్థం ఇదేనేమో అని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు సమర్థ శాఖ అధికారులకు తెలిపినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని వినియోగదారులు వాపోతున్నారు. కాగా ఇదే గ్రామంలో ఎయిర్టెల్ టవర్ ను నిర్మిస్తున్నందున జియోకు బదులు ఎయిర్టెల్ కు మారితే సిగ్నల్ వస్తుందేమోనని వినియోగదారులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్టెల్ కు జియో వినియోగదారులు వెళితే జియోకు వినియోగదారులు తగ్గి ఎయిర్టెల్ కు పెరిగే అవకాశం ఉందని చెప్పవచ్చు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి జియో టవర్కు ఏదైనా సమస్య ఉంటే సరిచేసి నెట్వర్క్ వచ్చేలా చూడాలని జియో వినియోగదారులు కోరుతున్నారు.

## సురేష్ కుమార్ శెట్కర్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి

## కృతజ్ఞతలు తెలిపిన రాయికోడ్ మాజీ మార్కెట్ చైర్మన్ ఎసయ్య

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కర్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య కృతజ్ఞతలు తెలిపారు మంగళవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున జహీరాబాద్ పార్లమెంట్ నుండి ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ గెలుపుకు వెన్నంటే ఉండి ఆయన గెలుపుకు అందించిన ప్రతి ఒక్కరికి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# నంగునూరులో బిజెపి సంబరాలు



మేజర్ న్యూస్,నంగునూర్:- మోడీ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి విజయం పట్ల మెదక్ ఎంపీగా రఘునందన్ రావు విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నంగునూరు మండల కేంద్రంలో మంగళవారం బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బానసంచాలు కాల్చరు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకులు వల్లపురెడ్డి, రజనీకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రవీణ్ కుమార్, తుపాకుల నరేష్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కొండా గెలుపుతో సంబరాలు





బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 04): భారీ మెజార్టీతో చేవెళ్ల పార్లమెంట్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుతో బడంగ్పేట్ లో నియోజకవర్గ ఇన్చార్జి అందేల తోపాటు పలువురు బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బడంగ్పేట్ కార్పొరేషన్ లో బాణాసంచా కాల్చిన నేతలుతెలంగాణ సహా దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభంజనం సృష్టించటంతో మహేశ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటుకున్నాయి. బడంగ్పేట్ కార్పొరేషన్ నాదర్ గుల్ కార్పొరేటర్, మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ తీసి బాణాసంచా కాల్చారు. ఈసందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ఆరు గ్యారంటీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి పాలనపై నమ్మకం లేదన్నారు. ఈ ఎన్నికలు రెఫరెండం అన్న రేవంత్ రెడ్డి.. ఇన్చార్జిగా ఉన్న చేవెళ్ల పార్లమెంటులో బీజేపీ భారీ మేజార్టీతో దూసుకెళ్తుందిన్నారు. రాజీనామా చేయకుంటే ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అందెల శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి రాజశేఖర రెడ్డి, అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, రాజమోనిరాజు, పున్న భిక్షపతి, మంత్రి మహేష్ ముదిరాజ్, తోట ప్రతాప్ రెడ్డి, అరవింద్ రెడ్డి, బీజేవైఎం నాయకులు రాఘవేందర్, ఆర్. రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంగారెడ్డి, బాలాపూర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గుండె నాగార్జున బాబు, అరవింద్, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, మల్లేష్, రవికాంత్ గౌడ్, పెద్దయ్య, అమరేందర్ రెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## మల్లు రవి గెలుపుపట్ల అప్పారెడ్డిపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు తోట చంద్రయ్యయాదవ్, పల్లేటి జంగమ్మయాదయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదుట మాడ్గుల - దొడ్లపహాడ్ రహదారిపై బాణాసంచా కాల్చి కాంగ్రెస్‌కు, సోనియా, రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డిలకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, వడ్డె యాదయ్య, ఉడుతల లాలయ్యగౌడ్, ఉడుతల శ్రీనుగౌడ్, కాస శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని మూడవ సారి గెలుపొందడం శుభపరిణామం : కౌన్సిలర్ ఆదిత్యారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 04) : దేశ ప్రధానిగా నరేంద్రమోడీ మూడవ సారి కావడం శుభపరిణామమని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్యారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ఫలితాల ప్రకటన నేపథ్యంలో ప్రధాని మోడీ, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలకు ఓటు వేసిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే భారీ మెజారిటీతో బీజేపీపార్టీ అధికారంలోకి రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రధాని మోడీ చరిష్మాతో ఇటు చేవెళ్ల పార్లమెంట్‌తో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని వెల్లడించారు. బీజేపీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే భారతదేశం కీలకం కానుందని చెప్పారు. ప్రధాని మోడీ సారధ్యంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తిరిగి మోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టమైందన్నారు.

## మూడోసారి ప్రధానిగా మోడీ..

★మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 04):మూడోసారి అతిపెద్ద పార్టీగా బీజేపీది, మూడోసారీ ప్రధానిగా మోదీ విజయ్ సాదించినందుకు బడంగ్పేట్ సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన శంకర్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తపరిచారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి మూడోసారి అతిపెద్ద పార్టీగా, మూడోసారి ప్రధాని మోడిగా అదే విధంగా చేవెళ్ల పార్లమెంట్ కొండ భారీ మెజార్టీతో గెలవడంతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...1970 తర్వాత ఒక పార్టీ 10ఏళ్లకు పైగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీ లేదు. కానీ బీజేపీ మాత్రమే 50 ఏళ్ల తర్వాత చరిత్ర ను తిరగరాసింది. ఇప్పుడు కూడ సింగిల్ లార్జెస్ట్ పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు.బీజేపీ కి 243 వస్తె దాని దరిదాపుల్లో కాదు సగంలో కూడ ఏది లేదు. కాంగ్రెస్ కి అల్లంత దూరాన 98 దగ్గర ఉంది. ఎన్డీఏ 298 ఉంది. 50 ఏళ్ల రికార్డు ను బద్దలు కొట్టిన మోడీ కి ,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ్ కార్యవర్గ సభ్యులు రామిడి చంద్రశేఖర్ రెడ్డి, రాం రెడ్డి కార్యకర్తలు, అభిమానులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన తెలుగు తమ్ముళ్ల సంబురాలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 04): ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంపట్ల షాద్‌నగర్ పట్టణంలో తెలుగు తమ్ముళ్లు అంబరాన్నంటే రీతిలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముఖ్యకూడలికి చేరుకొని బాణా సంచాకాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. చంద్రబాబునాయుడి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు పెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంధం ఆనంద్, వెంకటయ్యగౌడ్, హన్మారి వెంకటయ్య, భాస్కర్‌గౌడ్, కందూరి అంజయ్యగౌడ్, అప్పన్నగారి భాస్కర్‌రెడ్డి, భూపతిరెడ్డి, రమేష్, సాయికుమార్, శ్రీను, అనంతయ్య, బక్కని శ్రీను, ఎంసీ రాజు, బక్కని కృష్ణయ్య, యాదయ్య, లింగారం రమేష్, నర్సింహులు, రవి, అశోక్‌గౌడ్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో కాంగ్రెస్ సంబరాలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ ( మే 04) నాగర్ కర్నూల్ ఎంపీగా మల్లు రవి విజయం సాధించడం పట్ల మంగళవారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై బాణసంచాలు కాల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ విజయం ప్రజా విజయంగా కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వస్పులజంగయ్య, గుర్రం కేశవులు, గాజుల శ్రీను, ఖాదర్, శ్రీను, పురుషోత్తం, శేఖర్, కుమార్ గౌడ్. యాదయ్య. మైసయ్య. అయోధ్య. సత్యం. బాబా. వెంకటయ్య. కుమార్. శ్రీను. వెంకటేష్. నర్సింహా. జలాల్. అంజద్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి సంబురాలు



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 4): కేంద్ర పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అత్యధిక మెజార్టి సాధించి 3వ సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడంతో అలాగే చెవేళ్ల పార్లమెంట్ బిజెపి సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టితో గెలిచిన సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ నాయకులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు బీరప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, అంజన్‌కుమార్, సిద్దప్ప, రాఘవరెడ్డి, యాదయ్య, వేణు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో టిడిపి కూటమి విజయంతో సంబరాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 04)ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఘనవిజయం సాధించడం పట్ల టిడిపి నాయకులు మంగళవారం ఆమనగల్లు పట్టణంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి జెండాలు చేతబూని పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి బానసంచాలు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ యాదిలాల్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వైసిపిఅరాచక, నియంత పాలనకు చరమగీతం పాడి ఆ రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి ప్రజలు చరిత్ర సృష్టించారని ఆయనకొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కండే భాస్కర్, రాములు, కుమార్ గౌడ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి హయంలో కల్వకుర్తి సమగ్రాభివృద్ధి



▶▶ నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ గెలుపుకు కృషిచేసిన ఎమ్మెల్యే, ప్రజలు, పార్టీ శ్రేణులందరికి కృతజ్ఞతలు ▶▶ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రజలు వంశీచంద్‌రెడ్డి సేవలను పొందలేకపోవడం బాదాకరం ▶▶ ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): ప్రజాసమస్యల పరిష్కారానికి అహర్నిషలు కృషిచేసే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిల హయంలో కల్వకుర్తి నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి నోచుకుంటుందని మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ అన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ గెలుపుకు రాత్రింబవళ్ళు కష్టించి పనిచేసిన కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం వెలువడ్డ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో డాక్టర్ మల్లు రవి భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల పాండుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండపల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదానికి గురై గాయాలను సైతం లేకచేయకుండ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు పాటుపడ్డారని తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానంలో ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి సేవలను అక్కడి ప్రజలు వినియోగించుకోలేకపోవడం బాదాకరమని పాండుగౌడ్ పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి సైతం అనుకున్న మెజార్టీని ఇవ్వలేని దేశప్రజలు బిజెపి నేతృత్వంలో ఎన్.డి.ఎ ప్రభుత్వ నియంత పాలనను మరో ఐదేండ్లు భరించకతప్పడం లేదని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ గెలుపుకు కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలందరికి మరోమారు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పాండుగౌడ్ వివరించారు.

# దేశప్రజలంతా నరేంద్రమోడీ పాలననే కోరుకుంటున్నారు

▶▶ కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టనున్న బిజెపి ప్రభుత్వం ▶▶ డి.కె అరుణ గెలుపు పట్ల అన్నెబోయిన్‌పల్లిలో బిజెపి నాయకుల సంబురాలు ▶▶ బిజెపి మాడ్గుల మండల ఉపాధ్యక్షులు ఆమనగంటి నరోత్తమ్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): దేశప్రజలంతా ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారనేందుకు 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల ఉపాధ్యక్షులు ఆమనగంటి నరోత్తమ్‌రెడ్డి అన్నారు. 370 ఆర్టికల్, త్రిబుల్ తలాక్ రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలతో పాటు దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న భవ్య రామమందిర నిర్మాణం పూర్తిచేసిన నరేంద్రమోది ప్రభుత్వ పనితీరుకు ప్రజలంతా పట్టంగట్టడంతో కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థినీ డి.కె. అరుణ విజయం సాధించడం పట్ల అన్నెబోయిన్‌పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి బిజెపి మండల ఉపాధ్యక్షులు నరోత్తమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నరోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను అమలుచేసి ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలువనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో డి.కె అరుణ గెలుపుకు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీశైలం గౌడ్, మట్ట సాలయ్య, ఎర్కల మల్లేష్, నర్సింహ్మా, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# కౌండిన్య పొదుపు సంఘం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



షాబాద్ మేజర్ న్యూస్ :షాబాద్ మండల పరిధిలోని నాగర్ కుంట గ్రామానికి చెందిన కలాల్ కిష్టప్ప గౌడ్ (52) సోమవారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న షాబాద్ మండల కౌండిన్య పొదుపు సంఘం సభ్యులు మరియు గౌడ సంఘం సభ్యులు కిష్టప్ప కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, షాబాద్ మండల గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో కౌండిన్య పొదుపు సంఘం వారు 10,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కౌండిన్య పొదుపు సంఘం వారు మాట్లాడుతూ... షాబాద్ మండలంలోని గౌడ కుటుంబాలన్నింటికీ అండగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య పొదుపు సంఘం సభ్యులు, షాబాద్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై విరిగిన చెట్టు

–3గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 4) ఃచేవెళ్లలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలుల బీభత్సం సృష్టించడంతో మండల పరిధిలోని మీర్జగూడ స్టేజీ వద్ద పెద్ద మర్రి చెట్టు విరిగిపడటంతో వికారాబాద్, పరిగి, తాండూరు, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు 3గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ అంతరాయం కూడా ఏర్పడింది. విషయం అందుకున్న పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది చెట్టు విరిగిన స్థలానికి వెళ్లి జేసీబీ సహాయంతో చెట్టు పక్కకు తొలగించి వాహనాలు రాకపోకలను పునరుద్ధరించారు.

# జల్ పల్లిలో బీజేపి సంబరాలు





జల్ మల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04):తెలంగాణ సహా దేశవ్యాప్తంగా బీజేపి ప్రభంజనం సృష్టించడంతో మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ బీజేపి నాయకులు సంబరాలు చేసుకున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామం సహా శ్రీరామ కాలనీలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు మాటలకే తప్ప,చేతలకు లేవని అన్నారు. బీజేపి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మి గెలిపించుకున్నారని ధీమా వ్యక్తం చేశారు.అలాగే చేవెళ్ల పార్లమెంటులో బీజేపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.రాబోయే రోజులలో తెలంగాణలో బీజేపి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.కాంగ్రెస్, బిఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలన్నారు బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి బీజేవైఎం జనరల్ సెక్రెటరీ గౌర మురళి,గొరిగే మల్లేష్,షేర్ సింగ్ యోగి, దూడల శేఖర్,ఈరంకి నర్సింగ్ రావు,ఎం శ్రీకాంత్,గొరిగే శ్రీకాంత్,గౌర మురళీకృష్ణ,నర్సింగ్,రమేష్ పూరి,మహదేవ్, మండప్ప,బాలాజీ,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు సందర్భంగా సర్దార్ నగర్,మన్‌మర్రి గ్రామంలో సంబరాలు



షాబాద్ మేజర్ న్యూస్ :షాబాద్ మండల కేంద్రంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి బ్యాండ్ మేళాల మధ్య బిజెపి నాయకులు అనంతరం మండల కేంద్రంలోని చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. గతంలో షాబాద్ లో బిజెపి పార్టీ బలహీనంగా ఉండేది కానీ బిజెపి పార్టీ నాయకుల కార్యకర్తల దృఢ సంకల్పంతో పార్టీ రోజురోజుకు బలపడుతూ వచ్చిందని, అసెంబ్లి ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రత్నం స్వల్ప ఓట్లతో ఓటమిని చవిచూశాడని, అయినప్పటికీ నాయకులు కార్యకర్తలు ఏమాత్రం కృంగిపోకుండా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేశారు అని అన్నారు దాని ఫలితమే ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడానికి కారణమయ్యిందన్నారు అదేవిధంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంచితనం ఆపదలో ఆదుకునే గుణం సేవాగుణం కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలుపుకి దోహదపడ్డాయి అన్నారు.

# శంకర్‌పల్లిలో బిజెపి నాయకుల సంబరాలు

చేవెళ్ల పార్లమెంటు కొండ విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మెజార్టీ రావడంతో సంబరాలలో బీజేపీ నాయకులు





శంకరపల్లి మేజర్ న్యూస్( జూన్ 4) శంకర్పల్లి మున్సిపల్ మరియు మండల కేంద్రాలలో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంటు స్థానానికి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీ రావడం పట్ల బీజేపీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. శంకర్పల్లి చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా బీజేపీ ని పటిష్టం చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు.బీజేపీ పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04):మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో నివాసం ఉంటున్న ఉత్తం సింగ్ రెండు నెలల క్రితం పశ్చిమ నుండి జీవనోపాధి కోసం కుటుంబ సభ్యులతో కలిసి తుక్కుగూడకు వలస వచ్చారు. అతను అతని భార్య పూజ పహరి 23 సంవత్సరాలు, అతని కుమారుడు ఐదు సంవత్సరాలు.తుక్కుగూడలో నివాసం ఉంటూ పని చేసుకుంటున్నారు.ఈనెల 3న 8:30 గంటలకు ఉత్తమ్ సింగ్ అతని భార్య పూజను మందలించి,రాత్రి భోజనం చేసి నిద్రపోయారు.ఈనెల 4న ఉదయం 4 గంటలకు ఉత్తం సింగ్ నిద్రలేచి చూడగా అతని భార్య, కుమారుడు కనిపించలేదు. దీంతో అతను అతని భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని పహాని షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బిజెపికి అండగా నిలిచిన మున్సిపాలిటీ ఓటర్లకు ధన్యవాదాలు

**మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు విజయంలో 5,349 ఓట్లు వేసి కీలకపాత్ర వహించిన బొల్లారం మున్సిపాలిటీ ఓటర్లకు బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఓ వీడియో సందేశంలో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే రఘునందన్ రావు విజయంలో కీలక పాత్ర వహించాయని, అదేవిధంగా రామ మందిర నిర్మాణం హిందుత్వం వంటి ప్రత్యేక అంశాలు రఘునందన్ రావు విజయంలో దోహదపడ్డాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీకి అండగా నిలిచిన ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# షెట్కార్ దే పై చెయ్యి...

- జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో సంబరాలు
- 45,962 ఓట్ల మెజారిటీతో విజయం




జహీరాబాద్ మేజర్ న్యూస్ : జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో హోరాహోరీగా ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మొదటి రౌండ్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ బీజేపీ అభ్యర్థి బి బి పాటిల్ పై ప్రతి రౌండులో ముందంజలో కొనసారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ పై 45,962 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, జుకల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ నుంచి బిబి పాటిల్, బిఆర్ఎస్ నుంచి గాలీ అనిల్ కుమార్, కాంగ్రెస్ నుంచి సురేష్ షెట్కార్ లు పోటిలో నిలిచారు. మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ పై 45962 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.జుక్కల్ (ఎస్సీ) 153855 ,బాన్సువాడ 151516 , ఎల్లారెడ్డి 172928 ,కామారెడ్డి 182325 , నారాయణఖేడ్ 172508 , ఆందోల్ (ఎస్సీ) 191320 , జహీరాబాద్ (ఎస్సీ) 200597 ,మొత్తం:1225049 ఓట్లు పోలయ్యాయి

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని రాఘవానితండాకు చెందిన నెనవాత్ నెహ్రు (35) అనే వ్యక్తి మంగళవారం సాయంత్రం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెహ్రు వ్యవసాయంతో పాటు తన బావమరిదికి చెందిన రెస్టారెంట్ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటూ జీవిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం జాతీయ రహదారి పక్కన ఉన్న రెస్టారెంట్ వద్ద పేరు బోర్డుకు విద్యుత్ వెలుగులు రాకపోవడంతో తీగలు సరి చేయడానికి రేకులపైకి ఎక్కి మరమ్మతులు చేయబోయాడు. ఇంతలో విద్యుత్ షాక్ కు గురై నెహ్రు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎస్సై శంకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వైభవంగా రేణుక మాతాకు అభిషేకం





కొల్చారం. సూర్య మేజర్ న్యూస్: అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ మౌనిక కృష్ణ గౌడ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన [illegible] సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 23 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ మౌనిక కృష్ణ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలోరామాగౌడ్,పాపగౌడ్, కిరణ్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, ,సుధాకర్ గౌడ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో...

# కాంగ్రెస్ విజయం



మొదటిపేజీ తరువాయి...

### . జహీరాబాద్ లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయం

జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ సిట్టింగ్ ఎంపీ ఆయన బీబీ పాటిల్ పై 49 వేల పైచిలుకు మెజార్టీతో విజయ డంకా మోగించారు. జహీరాబాద్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ రెండో స్థానంలో నిలిచారు. పార్లమెంట్ ఎలక్షన్ కు ముందు బీఆర్ఎస్ పార్టీ ఎంపీగా ఉన్నారు బీబీ పాటిల్, బీజేపీ పార్టీలో చేరి జహీరాబాద్ ఎంపీగా పోటీలో ఉన్నారు. ప్రధానంగా తన ఓటమికి చుట్టూ ఉన్న కొంతమంది కారణమని నియోజకవర్గ వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆయన ప్రచారం చేస్తున్న సందర్భంలోనే కొందరి మాటలకే విలువ ఇస్తున్నారని వారు చెప్పినట్టుగానే ముందుకు వెళ్తున్నారని ఆరోపణలు వినిపించాయి. పార్లమెంటు పరిధిలోని కిందిస్థాయి నాయకులను కలుపుకపోవడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే ఆయన ఓటమికి కారణాలుగా స్పష్టంగా అర్థమవుతుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రస్తుత జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మూడో స్థానంలో ఘోర పరాజయాన్ని మూట కట్టుకున్నారు. హరీష్ రావు మాయల్లో పడి కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో పోటీలో ఎవరు ముందుకు రాకపోవడంతో ఆర్థికంగా ఉన్న గాలి అనిల్ కుమార్ ను హరీష్ రావు ప్రోత్సాహంతో జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించారు.స్థానికుడు కాకపోవడంతో క్యాడర్ తో సమన్వయం చేసుకోకపోవడంలో పరాజ్యాన్ని మూట కట్టుకున్నారు.

## మండలంలో బిజెపి విజయోత్సవ సంబరాలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలను పార్టీ నాయకులు ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.సార్వత్రిక ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ స్థానంలో బిజెపి పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు విజయం సాధించడంతో పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చారు. అనంతరం బ్యాండ్ బాజా తీన్మార్ స్టెప్పులతో సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.